అనునిత్యం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

శనివారం 25 ఫిబ్రవరి 2023

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

- జిల్లా రవాణా శాఖ అధికారి వాణి

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని జిల్లా రవాణా శాఖ అధికారి వాణి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్ లో హెూండా షోరూం ఆధ్వర్యంలో హెచ్ స్మార్ట్ హెూండా న్యూ స్కూటీ లాంచింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూటీ కొన్నామని సంబర పడకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని సూచించారు. వాహనాన్ని నడిపే ప్రతి 300 మందిలో హెల్మెట్ లేకుండా 275 మంది ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో హెూండా షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి ప్రభుత్వ ఆస్పత్రికి మహర్దశ



50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసినట్టు మండల నాయకులు తెలిపారు. స్పీకర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు జీవో జారీ చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 50 పడకల ఆస్పత్రి అప్‌గ్రేడ్‌తో స్పీకర్ పోచారం కల నెరవేరిందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత

- ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం
- రాష్ట్ర క్రీడలు, ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డిటౌన్

ఉద్యోగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర క్రీడలు, ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జీతభత్యాలు, పదోన్నతులు వంటి అనేక విషయాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలకంటే తెలంగాణ ఉద్యోగులు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. అంగన్వాడీలు, ఆశావర్కర్లు మొదలుకుని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వరకు ప్రతి ఉద్యోగి సాధకబాధకాలను గుర్తెరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఉద్యోగులకు మేలు చేకూర్చే రీతిలో సానుకూల నిర్ణయాలు అమలు చేస్తున్నారని అన్నారు.

టీఎన్జీవో 34వ జిల్లా స్థాయి అంతర్ శాఖల క్రీడోత్సవములను పురస్కరించుకొని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మైదానంలో ఏర్పాటు చేసిన క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పతాకావిష్కరణ గావించి లాంఛనంగా క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారి నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పరిధిలో పని చేసే ఉద్యోగుల కంటే తెలంగాణ ఉద్యోగులకు ఎక్కువ జీత భత్యాలు అందిస్తుండడం ద్వారా కేసీఆర్ సర్కార్ చరిత్రను తిరగరాసిందని అభివర్ణించారు. ప్రభుత్వ దార్శనిక పాలన, కష్టపడి పని చేసే ఉద్యోగులు ఉండడం వల్లనే జాతీయ స్థాయిలో తెలంగాణాకు అనేక అంశాల్లో వరుస అవార్డులు వరిస్తున్నాయని పేర్కొన్నారు. ఒక్క ఉద్యోగులు అనే కాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి తెలంగాణ ప్రభుత్వం పాలన సాగుతోందని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో అమలవుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల ఔన్నత్యం స్పష్టమవుతుందని అన్నారు. కాగా, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 17670 క్రీడా ప్రాంగణాలు అందుబాటులోకి వచ్చాయని, త్వరలోనే మరో 19 వేల క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పూర్తి కానుందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ వివరించారు.



క్రీడా జ్యోతిని వెలుగిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, టీఎన్‌జీవోలు

నిజామాబాద్ కు చెందిన అంతర్జాతీయ బాక్సర్ నిఖత్ జరీన్ కు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో సుమారు 20 కోట్ల రూపాయల విలువ చేసే 600 గజాల స్థలాన్ని అందించిందని, తొందరలోనే ఆమెకు గ్రూప్-1 హెూదాతో కూడిన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) ఉద్యోగం కూడా కేటాయించనుందని తెలిపారు. ఇదే ప్రాంతానికి చెందిన మరో క్రీడాకారిణి ఇషాసింగ్‌కు కూడా ప్రభుత్వ పరంగా స్థలం అందజేశామని అన్నారు. కాగా, క్రీడాకారులందరూ ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని, క్రీడా స్ఫూర్తిని చాటాలని, గెలుపోటములను సమంగా స్వీకరించాలని సూచించారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, అనునిత్యం విధుల్లో నిమగ్నమై ఉండే ఉద్యోగులు క్రీడలను తమ జీవితంలో భాగంగా మలచుకోవాలని సూచించారు. దీనివల్ల ఉద్యోగరీత్యా ఎదురయ్యే ఒత్తిళ్లను అధిగమించగలుగుతారని, శారీరక, మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల వల్ల ఉద్యోగుల్లో సహృద్భావ వాతావరణం నెలకొంటుందని, క్రీడలు అందించే ఉల్లాసంతో ఉద్యోగులు మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అయితే, ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, ఎమ్మెల్సీ వి.గంగాధర్ గౌడ్, నగర మేయర్ దండు నీతూకిరణ్, సుడా ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, ఎంప్లాయ్ జేఏసి రాష్ట్ర ఛైర్మన్ మామిళ్ళ రాజేందర్, టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా ఛైర్మన్ అలుక కిషన్, ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి మెమోంటో అందజేత

జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి : మంత్రి

కామారెడ్డి టౌన్ : ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి కామారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల, పర్యటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో శుక్రవారం టీఎన్‌జీవో ఆధ్వర్యంలో 2023 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలలో గెజిటెడ్ ఉద్యోగులు ముందంజలో ఉండాలని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు తమ విధులను ప్రశాంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వచ్చిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎక్సైజ్ అధికారి రవీందర్ రాజు, టీజీవో ప్రతినిధులు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డి, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి, కార్యదర్శి సాయిలు, ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, లింగం, అధికారులు పాల్గొన్నారు.

ఊపిరి తీసిన ఊరి గొడవలు

- మృత్యువుతో పోరాడి సదానంద్ మృతి
- ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబం

నవతెలంగాణ-నందిపేట్



మృతిచెందిన సదానంద్

ఊరి గొడవలు చివరికి ఓ ప్రాణం తీశాయి. ఓ కుటుంబానికి పెద్దదిక్కును దూరం చేసి వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టాయి. నందిపేట్ మండలం వెల్మల్ గ్రామానికి చెందిన సదానంద్(29).. గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని వెల్మల్ గ్రామంలో గత కొన్ని నెలల నుంచి విలేజ్ క్యాషియర్ పదవి కోసం రెండు వర్గాల మధ్య గొడవ నడుస్తున్న విషయం విధితమే. అయినా పాలకులు, అధికారులు పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఎదుటి వర్గానికి చెందిన వారు.. సదానంద్‌ను రెచ్చగొట్టి ఉసిగొల్పారు. దీంతో సదానందం తన తండ్రితో గొడవపడ్డాడు. ఈ క్రమంలో ఇంట్లో గొడవపడి సదనంద్ తన తండ్రి తన మాటలు వినడంలేదని మనస్తాపనికి గురై శనివారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. కుటుంబీకులు జిల్లా కేంద్రం లోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించా రు. వారం రోజులుగా చికిత్స పొందు తున్న ఆయన.. పరిస్థితి విషమించి శుక్రవారం మృతిచెందాడు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకు న్నాయి. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తి మృతిచెంద డంతో కుటుంబీ కుల రోదనలు అక్కడున్న వారిని కలిచివేశాయి.

కేసు నమోదులో తాత్సారం..?

పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసిన సదానంద్ నుంచి ఆస్పత్రిలో పోలీసులు జడ్జి సమక్షంలో వాగ్మూలం సేకరించారు. అయినా ఇప్పటి వరకు నిందితులపై ఎలాంటి కేసూ నమోదు చేయాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

పోలీసుల పికెట్

సదానంద్ మృతితో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పికెట్ నిర్వహించారు. గల్లీల్లో పోలీసులు గస్తీ కాశారు. కాగా మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు నేడు ఆందోళనకు సిద్ధమవుతున్నట్టు సమాచారం.

పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజాంసాగర్



ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే షిండే

మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే హన్మంతు షిండే పాల్గొన్నారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభోత్సవం, మన ఊరు మన బడి, గురుకుల పాఠశాలలో కళాశాల అదనపు గదుల ప్రారంభోత్సవం అదేవిధంగా నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఘనంగా జడ్పీ చైర్‌పర్సన్ శోభ రాజు పుట్టిన రోజు వేడుకలు

మండలంలో జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ దఫెదర్ శోభ రాజు పుట్టిన వేడుకలను నిర్వహించారు. గోర్గల్ లోని బెడిల మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహమ్మద్‌నగర్ గ్రామంలో ఎమ్మెల్యే హన్మంతు షిండే కేక్ కట్ చేసి జడ్పీ ఛైర్పర్సన్ ధఫేదర శోభ రాజులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ ఛైర్మన్ దఫేదర్ రాజు మండల నాయకులు దుర్గారెడ్డి, వైస్ ఎంపిపి మనోహర్, గంగారెడ్డి, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు టీయూకు గవర్నర్ రాక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీకి నేడు (శనివారం) రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ రానున్నారు. యూనివర్సిటీలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహా సాంగ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'గ్లోబల్ లీడర్‌గా భారతదేహానికి ఉన్న అవకాశాలు, సవాళ్లు' పై నిర్వహించే సదస్సులో ముఖ్య అతిథిగా హాజరవనున్నట్టు సెమినార్ డైరెక్టర్ డాక్టర్ ఎం సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో కీనోట్ స్పీకర్‌గా అఖిల భారతీయ రాష్ట్రీయ శై క్షిక్ మహా సంగ్ నేషనల్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంత లక్ష్మణ్ హాజరై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ సదస్సు దేశాన్ని ఆత్మనిర్భార్ భారత్‌గా అభివృద్ధి పరచడంలో, గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా ఎదగడంలో ప్రపంచానికి చిరుధాన్యాలు పంపిణీ చేయడంలో, నూతన విద్యావ్యవస్థ ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ఐటీ హబ్ బయోసైన్స్ హబ్‌గా భారతదేశం ఎదుగుతున్న సందర్భంలో జీ 20 లో నాయకత్వం వహిస్తున్న సందర్భంలో ఎదురయ్యే సవాళ్లపై చర్చ జరగనున్నట్టు తెలిపారు.

బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

నవతెలంగాణ-తాడ్వాయి

మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఐకెపి ఎపిఎం రవీందర్ తెలిపారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శుక్రవారం మహిళా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బ్యాంకు రుణాలు తీసుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సంఘాలు మరింత బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ కోతలను నివారించాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఊర్లల్లో అప్రకటిత కరెంట్ కోతలు కొనసాగుతున్నాయని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి నియోజక వర్గ ఇంచార్జి నిజ్జన రమేష్ విమర్శించారు. విద్యుత్ కోతలను నివారించాలని కోరుతూ విద్యుత్ ఎల్లారెడ్డి డివిజన్ సబ్ ఇంజనీర్ దీపికకు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు తెలంగాణలో నిరంతరంగా విద్యుత్ ఇస్తున్నామని దేశవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి అమలు చేస్తామని గొప్పలు చెబుతున్నారని, అడ్డగోలు కొనుగోలుతో విద్యుత్ కొనుగోలు బకాయిలు ఉండడం మూలంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలు తెలంగాణ ప్రభుత్వానికి విద్యుత్ సరఫరాను నిలిపివేసినారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోలు, సరఫరాపై శ్వేతపత్రం అందజేయాలని, అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్, జిల్లా నాయకులు రజినీకాంత్, యువజన సమితి జిల్లా అధ్యక్షులు చాకలి కుమార్, సాయిలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- జీపీ కార్మికుల, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి
- పాదయాత్రలో సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



పాదయాత్ర చేపట్టిన పంచాయతీ కార్మికులు, నాయకులు

జీపీ కార్మికుల, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్, కారోబార్ యునియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్రకు సంఘీభావంగా ఎల్లారెడ్డిలోని సాయిబాబా ఆలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. అనంతరం ఎంపిడిఓ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామపం చాయతీ సిబ్బందికి మరియు పారిశుద్ధ కార్మికులకు కారోబార్లకు గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని దీనితో వాళ్ళ కుటుంబాలు గడవక చాలా ఇబ్బం దులు పడుతు న్నారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గ్రామపంచా యతీ సిబ్బందికి, కార్మికులకు అందరికీ పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు చేయించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఆదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని జీవో నంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు 26వేల రూపాయలు ఇవ్వాలని గ్రామ పంచాయతీ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ జిల్లా అధ్యక్షుడు దుర్గాగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్, మున్సిపల్ యునియన్ జిల్లా నాయకులు కృష్ణ, చంద్రయ్య, వేణుగౌడ్, బాలయ్య, కృష్ణ మూర్తి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ ఇండ్ల' దరఖాస్తులకు ఆహ్వానం

- దళారులను నమ్మొద్దు.. ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు
- మున్సిపల్ ఛైర్మన్ సత్యం, ఆర్డీవో శ్రీనివాస్ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్, ఆర్డీవో

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇల్లు పంపిణీకి సిద్ధం అయినట్లు ఎల్లారెడ్డి మున్సిపల్ ఛైర్మన్ కుడుముల సత్యనారాయణ, ఆర్డీవో శ్రీనివాస్ నాయక్ శుక్రవారం తెలిపారు. విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ మున్సిపాలిటీ పరిధిలో 600, డబల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మిస్తుండగా, మొదటి విడతగా 300 గృహాలు పూర్తికావ స్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన వారు దరఖాస్తు మున్సి పాలిటీ కార్యాలయంలో కానీ ఆర్డీవో, తహసిల్ కార్యాల యంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికి ఎంపిక చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేస్తారని ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదని ప్రజలను ఛైర్మన్ కోరారు. ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రతి పేద పేదవారికి డబల్ బెడ్రూం ఇల్లు అందించాలని కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. దళారులను ఆశ్రయించొద్దని, అర్హులను గుర్తించి ఇండ్లు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉషా గౌడ్, ఎల్లారెడ్డి సింగల్ విండో ఛైర్మన్ నరసింహులు, కౌన్సిలర్స్ రాము, ఎరుకల సాయిలు, పెద్దారెడ్డి ఎంపీటీసీ సంతోష్, తిమ్మాపూర్ సర్పంచ్ మామిడి దామోదర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-మద్నూర్



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న సిబ్బంది

దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ సెక్షన్ ఉద్యోగులు నిరసన చేపట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలో గల విద్యుత్ శాఖ సబ్ స్టేషన్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. పీఆర్సీ, జీపీఎఫ్, కన్వర్షన్ తదితర సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. పెండింగ్ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుంటే రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఉద్యమాలను మరింతగా ఉధృతం చేస్తామని అన్నారు.

వివాహిత ఆత్మహత్య

- బంగారం కొనేందుకు డబ్బులు ఇవ్వలేదని మనస్తాపం

నవతెలంగాణ- రామారెడ్డి



బంగారం కొనుగోలు చేసేందుకు డబ్బులు ఇవ్వలేదని మనస్థాపం చెంది వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని పోసానిపేట్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని పోసానిపేట గ్రామానికి చెందిన దార నందిని (28), సత్యనారాయణకు ఎనిమిదేండ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కొడుకులు. కాగా భర్త ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లేందుకు భార్య నందిన తన మూడు తులాల బంగారం విక్రయించి డబ్బులు ఇచ్చింది. గల్ఫ్ వెళ్లి వచ్చినా అప్పులు తీర్చలేకపోవడంతో ఊర్లో ఉన్న ఎకరం భూమిని విక్రయించి అప్పులు తీర్చగా, మిగిలిన డబ్బులతో కామారెడ్డిలో ప్లాట్‌లు కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో అనారోగ్యానికి గురికాగా.. చికిత్స కోసం ప్లాట్‌లను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. విక్రయించగా వచ్చిన డబ్బులతో బంగారం కొనుగోలు చేసి ఇవ్వాలని కొన్ని రోజులుగా ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె తల్లి కుడుదుల నీలవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నేటి నుంచి బీరప్ప కళ్యాణ మహెూత్సవాలు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని బోనాల గ్రామంలో శుక్రవారం నుండి 9 రోజులపాటు బీరప్ప కళ్యాణ మహెూత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్టు మాజీ సర్పంచ్ కురుమ లక్ష్మీ సాయిలు తెలిపారు. శుక్రవారం నుండి మార్చి 4వ తేదీ వరకు కళ్యాణ మహెూత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు. శుక్రవారం పోచమ్మ పండుగ, శనివారం గద్దె బోనాలు, ఆదివారం గంగ బోనాలు, సోమవారం బీరప్ప కామరతి కళ్యాణం, మంగళవారం ఒగ్గు కథ, బుధవారం నాగవెల్లి, శుక్రవారం బయన్న పండుగ, మార్చి 4వ తేదీన చివరి రోజు బీర్లవారు వెళ్ళిపోవుట రోజువారి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఆయా గ్రామాలకు చెందిన కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో 25 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు జడ్పీటీసీ సభ్యులు శంకర్ నాయక్, డిసీసీబి డైరెక్టర్ సాయికుమార్‌లతో కలసి గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చెర్మెన్ రెడ్డి రాజులు, లొంక తండా సర్పంచ్ ప్రేమసింగ్, ఉప సర్పంచ్ కొమ్ముల రమేష్, మండల కోఆప్షన్ మెంబర్ ముస్తఫా, పిఏసిఎస్ డైరెక్టర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా సంస్థ సందర్శన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ను (ఎజిఎం ప్రధాన కార్యాలయం హైదరాబాద్) డి శ్రీనివాస్ రావు, సాయి ప్రభు (ఏఎస్ఎం -ఎఫ్ఐ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం నిజామాబాద్) శుక్రవారం సందర్శించారు. ప్రస్తుతం సంస్థ లో వసతులు, నిర్వహిస్తున్న తరగతులపై అడిగి తెలుసుకున్నారు. ప్రతి వ్యక్తి ఆర్థికంగా అభివృద్ధి చెంది ఉండాలన్నారు. అక్షరాస్యతపై అవగాహన వసతులు అర్ఎస్ఈసీటీఐలో శిక్షణ కు వచ్చే వారికి మెరుగైన వసతులను, కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని శ్రీనివాస్ చెప్పారు. కార్యక్రమం వెంకట్, (సెర్ప్) నీలిమ, సుంకం అర్ఎస్ఈసిటిఐ డైరెక్టర్ శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, రామకృష్ణ, రంజిత్, నదీనా పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో శుక్రవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్యాధికారి డాక్టర్ బేగ్ గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ కోసం మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ మేకలకు, గొర్రెలకు ఎలాంటి వ్యాధులు రాకుండా, అనారోగ్యం పాలు కాకుండా ఉండడానికి ముందస్తు జాగ్రత్తలో భాగంగా నట్టల నివారణ మందులు వేస్తున్నట్టు తెలిపారు. మేకలు గొర్రెలు ఉన్న వారు నట్టల నివారణ మందులు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ నాగభూషణం, భూమేష్, కురుమ సంఘం బోధన్ మండల అధ్యక్షులు మేడి రవి, నాయకులు బీరుగొండ, పోచుగొండ, ఎర్రగొండ, మల్లేష్, మల్లుగొండ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు విడుదల చేయకుంటే వంట బంద్ చేస్తాం

- మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి
- డీఈవోకు సమ్మెనోటీసు అందజేత


వినతిపత్రం అందజేస్తున్న చక్రపాణి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మధ్యాహ్న భోజన కార్మికుల బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి డిమాండ్ చేశారు నిజామాబాద్ జిల్లాకు 20 కోట్ల బకాయి ఉన్నందున 13నుండి వంట బంద్ చేస్తామని శుక్రవారం డీఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఈ సంవత్సరం ఒకేసారి డబ్బులు వచ్చాయన్నారు. అక్టోబర్ నుంచి బిల్లు పెండింగ్ ఉందని, కోడిగుడ్ల బిల్లులు ఆగస్టు నుంచి పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఒకటినుండి ఎనిమిది వరకు బిల్లులు నవంబర్ నుంచి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ తిరుమల రెడ్డి ఒక పాఠశాలను సందర్శించి అక్కడ నాణ్యమైన భోజనం పెట్టాలని, మెనూ ప్రకారం ఇవ్వాలని ఏజెన్సీలకు చెప్పారన్నారు. మెనూ ప్రకారం స్లాబరేట్ ఇస్తున్నారా.. వాళ్ళు చేసిన కష్టానికి వేతనాలు ఇస్తున్నారా.. అని ప్రశ్నించారు. ఒకటే బియ్యం ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారన్నారు. మూడువేల రూపాయలు పెంచుతున్నట్లు మార్చిలో చెప్పారు. మార్చ్ నుంచి అమలు చేయాలని చెప్పి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మార్చి 13 నుండి సమ్మెకు వెళు_న్నామని అన్నారు. కార్యక్రమంలో చామంతి లక్ష్మి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు,

రూ.17.83 కోట్లతో భీంగల్ మున్సిపల్ బడ్జెట్

ఆమోదం తెలిపిన కౌన్సిలర్లు

నవతెలంగాణ-భీంగల్

2023-24 సంవత్సరానికి గాను బడ్జెట్‌ను చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ప్రతి పాదించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సొంతనిధులు 3.05కోట్లు నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరైన నిధులు 14.63కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. డిపాజిట్ల రూపంలో రూ.15లక్షలు ఉన్నట్టు చూపారు. 2019 మున్సిపల్ చట్ట అనుసరించి జీతాలకు 1.26కోట్లు గ్రీన్ బడ్జెట్‌కు 35 లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణకు 58 లక్షలు, విద్యుత్ చార్జీలకు 6 లక్షలు, ఇంజనీరింగ్ విభాగ నిర్వహణకు 32.10 లక్షలు, సాధారణ పరిపాలన వ్యయానికి 29.02 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చుకు 1.25 లక్షలు కేటాయించారు. సొంతనిధులనుంచి 2.90కోట్లు ఖర్చులకు కేటాయించారు. బడ్జెట్‌ను కౌన్సిల్ తీర్మానం చేయడంతో కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ భగత్, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

పైప్ లైన్ మరమ్మతు పనులు పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్‌లో శుక్రవారం పైప్ లైన్ మరమత్తు పనులను సర్పంచ్ సక్కారం అశోక్ సందర్శించి పరిశీలించారు. గ్రామంలోని గుట్ట మీది పాత వాటర్ ట్యాంకు కు సంబంధించి 1988లో వేసిన సిమెంట్ పైపులైన్ పూర్తిగా దెబ్బతింది. దీంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గుండెబోయిన రాజు ఇంటి వరకు 20 రోజులుగా నల్ల నీళ్లు రావడం లేదు. నూతనంగా వేస్తున్న పైపులైన్ కు సంబంధించిన మరమ్మత్తులు మూడు రోజులుగా జరుగుతున్నాయి. ఈ పనులను సర్పంచ్ సక్కారం అశోక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా, ఎలాంటి లీకేజీలకు ఆస్కారం లేకుండా పైప్ లైన్ జాయింట్లను సరిచేయాలని పైపులైన్ వేస్తున్న సిబ్బందికి సూచించారు. ఎండలు ముదురుతున్నందున నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు త్వరితగతిన పైపు లైన్ పనులు పూర్తి చేయాలన్నారు. రెండు మూడు రోజుల్లోగా నూతన పైపులైన్ ను పూర్తి చేసి ప్రజలకు నల్లా నీళ్లను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు పెసరి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ మినీ సెమినార్ హాల్‌లో శుక్రవారం యూనివర్సిటీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీలో అనేక సమస్యలు నెలకొన్నాయని, యూనివర్సిటీలో విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా వసతి గృహాలు లేవని అన్నారు. ఒక్కో గదిలో 12 మంది విద్యార్థులు ఉంటున్నారని తెలిపారు. తక్షణమే అదనపు హాస్టల్ ను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెస్ చార్జీలు పెంచాలని, పీజీ విద్యార్థులకు ఫెలోషిప్ ఇవ్వాలని, యూనివర్సిటీ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్స్‌లను ప్రవేశపెట్టాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, జయంతి , యూనివర్సిటీ నాయకులు గౌని ప్రసాద్, రవీందర్, రామకృష్ణ , నరేష్, శేషు,అశ్విత్, శివ సాయి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఒలింపిక్ సంఘ జిల్లా అధ్యక్షుడు


కలెక్టర్‌ను కలిసిన సంజీవ్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవనంలో నూతన కలెక్టర్ అర్. హన్మంత్‌ను ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా ఒలింపిక్ సంఘ భవనం అవసరమని, కలెక్టర్ మైదానం వద్ద ఆడి టోరియం నిర్మిస్తున్నందున కలెక్టర్ మైదానం స్వాధీనం చేసుకుంటే నూతన మైదానం నిర్మించిన తర్వాతనే ఈ గ్రౌండ్‌ను స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ఒలింపిక్ భవనం మైదానం కోసం కృషి చేస్తానని కలెక్టర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు కిషన్ మాట్లాడుతూ.. జిల్లాలో అంతర్జాతీయ క్రీడాకారులు ఉన్నారని అందుకని జిల్లాలో ఒలింపిక్ భవనం, మైదానామ్ కావాలని అన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా సెపక్ తక్రా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదారి సంజీవ్ రెడ్డి, ప్రసాద్, సంఘ సభ్యులు ఉన్నారు.

ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం


ఏర్గట్ల జీపీని ప్రారంభిస్తున్న మంత్రి వేముల

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల, తాళ్ళరాంపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మండలకేంద్రంలో 12 లక్షలతో నిర్మించిన పీఏసీఎస్ అదనపు గది నిర్మాణాన్ని, 20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ఆవరణలో 18 లక్షలతో నిర్మించిన రేకుల షెడ్డును ప్రారంభించారు. అనంతరం తాళ్ళ రాంపూర్ గ్రామంలో 11 లక్షలా 73 వేలతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి,జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం, సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, తాళ్లరాంపూర్ ఉపసర్పంచ్ క్యాతం దేవేందర్, ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ ఛైర్మన్లు బర్మ చిన్న నర్సయ్య, పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్లు సిగసారం గంగారాం, జీకే శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు సున్నపు అంజయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ యువజన శాఖ మండలాధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, తాళ్ళరాంపూర్ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బోనగిరి రమేష్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో స్వయంపాలన


స్వయంపాలనాదినోత్సవం సందర్భంగా విద్యారులతో ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యా సంవత్సరం ముగింపును పురస్కరించుకుని పదవ తరగతి విద్యార్థులందరూ స్వయం పరిపాలాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. అనంతరం పలువురు విద్యార్థులు వారి అనుభవాలను పంచుకొంటూ... ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఎంత శ్రమిస్తారో, రకరకాల మనస్తత్వాలు గల పిల్లల ఏకాగ్రత ను సంసిద్ధపరచుటలో ఉపాధ్యాయులు పడే శ్రమ ఏంటో అర్థమైందని పేర్కొన్నారు. ఈఅనుభూతిని జీవితాంతం పదిలపరచుకొంటామనీ ప్రధానోపాధ్యాయులుగా చేసిన నవీన్ కుమార్, ఉపాధ్యాయులు అరవింద్, అఖిల్, విష్ణు వర్ధన్, అక్షయ్ వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవన్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నోటీసులను ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌బాబు

నవతెలంగాణ-నవీపేట్

మండలకేంద్రంలోని లింగమయ్య గుట్ట కాలనీలో నిరుపేదలకు రెవెన్యూ అధికారులు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని లింగమయ్య గుట్ట ప్రాంతంలో ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్న నిరుపేదలకు తహసీల్దార్లు మారినప్పుడల్లా నోటీసులు జారీ చేయడం ఇదెక్కడి సంప్రదాయమని ప్రశ్నించారు. 15 సంవత్సరాలుగా పక్కా ఇల్లు నిర్మించుకొని ఇంటి నెంబర్లు, కరెంట్ బిల్లులు, మౌలిక వసతులన్నీ కల్పించి తర్వాత ఇలా నోటీసులు జారీ చేసి భయభ్రాంతులకు గురిచేయడం సమంజసం కాదని అన్నారు. ఓవక్క రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 ప్రకారం రెగ్యులర్ చేస్తామని హామీ ఇస్తూనే మరోపక్క రెవెన్యూ అధికారులు ఇలా ప్రవర్తించడాన్ని ఆయన తప్పుపట్టారు. కాబట్టి వెంటనే నోటీసులను ఉపసంహరించుకోవాలన్నారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్, దేవేందర్ సింగ్, కిషన్, శివాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సుర్బిర్యాల్‌లో ఆధార్ కార్డు అప్డేట్ మేళా

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని సుర్బిర్యాల్ గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆధార్ కార్డు అప్డేట్ కార్యక్రమం సర్పంచ్ సట్లపల్లి సవితగణేష్ ప్రత్యేక చొరవతో నిర్వహించారు. ఆధార్ కార్డు అధికారులు మాట్లాడుతూ.. ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోకపోతే మార్చ్ నెల నుండి వచ్చే ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోతాయన్నారు. గ్రామంలోని వృద్ధులు ఆర్మూర్ వెళ్లి ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవడం ఇబ్బంది అవుతుందని తెలిపారు. కావున గ్రామ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.

దోమతెరలు పంపిణీ


దోమతెరలు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి సహకారాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కరుణన్న యువసేన నాయకులు దోమతెరలు పంపిణీ చేశారు. బోధన్ పట్టణం లో 18వ వార్డులో 10సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న కుటుంబాలకు దోమ తెరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఖాజా ఫయాజోద్దీన్, భాస్కర్ రాజ్), లొల్లి పర్వయ్య (న్యాయవాది), రాజగుప్తా, సాయిరెడ్డి, రవి, కరుణన్న యువసేన నాయకులు రాజశేఖర్, సురేష్, బుడ్డ పోశెట్టి, పోశెట్టి, గంగాధర్, శంకర్, రాంపూర్ వెంకట్, సాయిలు, రోహిన్, దేవిదాస్, అబ్బయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు క్రీడాపోటీలు



నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని బీటీనగర్ పాఠశాల కాంప్లెక్స్ స్థాయిలో శుక్రవారం విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. మండల విద్యాధికారి నాగనాథ్ ఈ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ.. విద్యార్థుల శారీరక మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. కావున విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటి ప్రతి ఆటలో పాల్గొనాలని సూచించారు. స్కిప్పింగ్, రన్నింగ్, ఖోఖో, కబడ్డీ ఆటల్లో విద్యార్థులు వారి సత్తా చాటారని, గెలుపొందిన వారికి బహుమతులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం సౌజన్య, ఉపాధ్యాయులు నగేష్, సంతోష్ కుమార్, సిఆర్పిలు యూసఫ్ అలీ, షఫీవుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు


ఆయిల్‌ఫాం మొక్కను పరిశీలిస్తున్న ఉద్యానవనశాఖ మాజీ డైరెక్టర్

నవతెలంగాణ-మోర్తాడ్

ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు అధిక లాభాలు కలుగుతాయని ఉద్యానవన శాఖ మాజీ డైరెక్టర్ లోక వెంకట్రాంరెడ్డి అన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంట సాగును ఆయన పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని పంట సాగు చేసి లాభాలను పొందాలని సూచించారు. పంట సాగువల్ల రైతులకు లాభాలు ఎలా కలుగుతాయో వివరించారు. ఆయన వెంట ఉద్యానవన శాఖ అధికారి సుమన్, ఫీల్డ్ ఆఫీసర్స్ మనోజ్ రెడ్డి, నవీన్, రైతులు పాల్గొన్నారు.

నిందితుడిని శిక్షించాలి ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రీతి కి న్యాయం చేయాలని, నిందితుడు సైఫ్ నీ వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సెంట్రల్ లైబ్రరీ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ బచ్చన్న బోయిన శివ మాట్లాడుతూ వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో సీనియర్ స్టుడెంట్ సైఫ్ వేధింపుల కారణంగా విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందన్నారు. వేధింపులకు గురిచేస్తున్నాడని కళాశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోక పోవడంతో సైఫ్ ఆగడాలు మితిమిరడంతో మనస్థాపానికి గురై ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందిన్నారు. నిందితుడు సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, సింహాద్రి, ప్రసాద్, మహర్షి, పావని అనుష తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షునికి సన్మానం


అధ్యక్షున్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ప్రెసిడెంట్ చేన్న రవికుమార్ ను శుక్రవారం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, సతీమణి రజితా రెడ్డి సన్మానించారు. పట్టణంలోని ఆలూరు రోడ్డు వద్ద యల్ల రాములు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ద్వారా రవికుమార్ తండ్రి చేన్న గంగాధర్ చేసిన సేవలు అభినందనీయమని, ముందు ముందు మరిన్ని సేవ కార్యక్రమాలు చేయాలని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పండిత్ పవన్, మల్యాల నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని గంగాస్థాన్ ఫేస్-2లోగల మహాలక్ష్మి మందిరంలో శుక్రవారం మాంతం మధు అన్నదానం కార్యక్రమానికి రూ. 15వేలు కమిటీ సభ్యుడు సంతోష్ రెడ్డికి అందజేశారు. నాలుగు సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని, కొన్ని కారణాలవల్ల అన్నదాన కార్యక్రమాన్ని నిలిపివేస్తారని తెలుసుకొని మాంతం.మధు తన వంతు సహాయం అందించాడు. ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు మధు తెలిపారు. కార్యక్రమంలో సంజీవ్,పూజారి పంతులు రాకేష్, కట్ట సతీష్, పాల్గొన్నారు.

యల్లా రాములు సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి


విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ అభివృద్ధిలో మాజీ ఎంపీపీ యల్ల రాములు సేవలు మరువలేనివని పీయూసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని దోబీ ఘాట్ ఆలూర్ రోడ్డు వద్ద యల్ల రాములు విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలూరు బైపాస్ రోడ్డు నిర్మించి ఆటో కూడా తిరగలేని ఇరుకు రోడ్ల కష్టాల నుంచి, కాలుష్యం చెర నుంచి ప్రజలను బయట పడేయాలన్నది ఆయన కలని అన్నారు. మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడుగా ఉన్న సమయంలోనే 1996లో కుటుంబ సభ్యులతో పుట్టపర్తివెళ్లి వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో రాములుతో పాటు ఆయన సతీమణి ప్రాణాలు కోల్పోయారన్నారు. మంచి నాయకునిగా ప్రజాభిమానం పొందిన రాములు విగ్రహాన్ని ఆయన కుమారుడు నరేందర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సహకారంతో ఆలూరు బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేశారు. రాములు విగ్రహం వద్ద ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఆయన సతీమణి రజితారెడ్డితోపాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఘనంగా నివాళులర్పించారు. ఇదే రోడ్డులో యల్లా రాములు బస్టాప్‌ను ప్రారంభించారు. తరువాత బైపాస్ రోడ్డుకిరువైపులా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటింగ్ సిస్టంను, సీసీ కెమెరాల విభాగాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్వయాన తన మేనమామ అయిన రాములు స్ఫూర్తితో ముందుకు సాగుతానన్నారు. ఆలూరు బైపాస్ రోడ్డు నిర్మించాలన్న రాములు మామ కలను సాకారం చేసి రుణం తీర్చుకున్నానని తెలిపారు. మొదట భూములు ఇవ్వడానికి రైతులు నిరాకరించారు... నిరసనగా ధర్నాలు, దీక్షలు చేశారు. బైపాస్ రోడ్డు వస్తే భూముల ధరలు పెరుగుతాయని రైతులకు నచ్చ చెప్పా.. సీఎం కేసీఆర్‌తో మాట్లాడి నష్టపరిహారం పెంచాం. రైతులను ఒప్పించి, మెప్పించి బైపాస్ రోడ్డు కోసం భూసేకరణ పూర్తి చేశాం. ఆలూరు రోడ్డు నిర్మాణం విశాలంగా జరిగింది. రోడ్డుకిరువైపులా లైట్లు, సీసీ కెమెరాల ను ఏర్పాటు చేశాం.ఈ బైపాస్ రోడ్డు నిర్మాణంతో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. రైతులు, ప్రజలు సంతోషంగా ఉన్నారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జీవన్ రెడ్డి, ఆయన సతీమణి రజితారెడ్డి లు కలిసి వేదికపైన దివంగత నేత రాములు కుటుంబ సభ్యులను, బంధు మిత్రులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేశారు. రోడ్డుకు యల్లా రాములు బైపాస్ రోడ్డుగా నామకరణం చేశారు కార్యక్రమంలో మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి, మాజీ ,జడ్పీటీసీ గంట సదానందం, మాజీ సర్పంచ్ కొంగి సదశివ్ , మున్సిపల్ ఛైర్పర్సన్ పండిత్ వినిత పవన్, వైస్ చైర్మన్ మున్ను, డాక్టర్ శంకర్, బీఆర్ కే రాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు విప్లవ కిరణ్, కోల వెంకటేష్, ఇట్టెం జీవన్, కటిపెల్లి వెంకట్ రెడ్డి సోదరులు,నందిపేట, మాక్లూర్, ఆలూర్, పట్టణంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కంటి సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పాలెపు సాయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు దుబ్బాక సుప్రియ కోరారు. శుక్రవారం మండలంలోని నాగపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుప్రియ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. గ్రామంలో వారం రోజులపాటు కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు డాక్టర్ నరసింహ స్వామి తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు అందజేస్తామన్నారు. సర్పంచ్ సాయమ్మ కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఆప్తాలమిస్ట్ శివకుమార్, డీఈవో అభినవ్, సూపర్వైజర్ ఎస్తేర్, ఏఎన్ఎంలు అరుణకుమారి, కృష్ణవేణి, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, బిఆర్ఎస్ నాయకులు పాలేపు రవి కిరణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం నిర్మాణ పనులు పరిశీలన

నవతెలంగాణ-జుక్కల్

డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను బిజ్జల్ వాడి గ్రామ సర్పంచ్ గౌళే యాదవ్ శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో నలుగురు లబ్దిదారులను గుర్తించినట్టు తెలిపారు. మూడు నిర్మాణాలు పిల్లర్ దశలో ఉండగా, మరొకటి స్లాబ్ పూర్తి చేసుకున్నట్టు తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టాలని గుత్తేదారుడికి ఆదేశించారు.



పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని బీర్మల్ తండాలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ భారత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా 1250 గొర్రెలకు, 1682 మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కుమార్, గులాబ్ సింగ్, హాజర్మల్, సిరిచంద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేడు ప్రజావేదిక

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల ఉపాధి హామీ ప్రజావేదిక కార్యక్రమం నేడు(శనివారం) ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించనున్నట్టు మండల అభివృద్ధి అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు సంవత్సరాల కాలంగా చేపట్టిన ఉపాధి హామీ పనుల పైన గ్రామ పంచాయతీల వారీగా సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇట్టి ప్రజా వేదిక కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అలాగే మండల జడ్పిటిసి సభ్యురాలు మండల పరిషత్ ఎంపీటీసీలు మండలంలోని సర్పంచులు మండలంలోని గ్రామ కార్యదర్శిలు ఈ ప్రజా వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పెద్దకొడప్‌గల్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/రామారెడ్డి

పెద్దకొడప్‌గల్‌లో సర్పంచ్ తిరుమల్ రెడ్డి సిసిరోడ్డు పనులను స్థానిక ప్రజా ప్రతినిధులుతో కలసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జుక్కల్ శాసన సభ్యులు హన్మంత్ షిండే సహకారంతో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుంతున్నాయని అన్నారు. మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీకి ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో నిధులు కేటాయించడం జరగిందని దింతో పెద్దకొడప్ గల్ గ్రామానికి 15 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. దాదాపు ఇప్పటి వరకు పెద్దకొడప్ గల్ గ్రామానికి కోటి రూపాయల నుండి 50లక్షల వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఇంకేదైనా ప్రజలకు అవసరం పడే పనులు ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే మా ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రతి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి దూసుకెళ్లేగా అభివృద్ధి పనులను చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమలరెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖండేరావ్ పటేల్, హనుమంత్ రెడ్డి, గొండవిట్టల్, ప్రేమ్ సింగ్, మేస్త్రిరాములు, తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని పోసానిపేటలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను ఎంపీపీ దశరథ్ రెడ్డి, సర్పంచ్ గీ రెడ్డి మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ సహకారంతో నిర్వహిస్తున్నామని అన్నారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని, బంగారు తెలంగాణ సాధన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల రైతు బంధు అద్యక్షులు మండల రైతు బంధు అధ్యక్షులు నారాయణరెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డెస్క్ బెంచీలు ఏర్పాటు



డెస్క్ బెంచీలో కూర్చున్న విద్యార్థులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో ఇస్సన్నపల్లి మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా 32 డిస్క్ బెంచీలు, నాలుగు బ్లాక్ బోర్డులు ఏర్పాటు చేసినట్టు గ్రామ సర్పంచ్ కందూరి బాలమణి లింబాద్రి తెలిపారు. పాఠశాలను మన ఊరు మనబడికి ఎంపిక చేసి, పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మల్యాద్రిరెడ్డికి మతిస్థిమితం లేదు

స్పీకర్ ను విమర్శించే అర్హతాలేదు : బీఆర్ఎస్

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ రాష్ట్ర శాసనసభ పతి బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని విమర్శించి కనీస అర్హత లేదని, మల్యాద్రిరెడ్డికి మతిస్థి తమితం తప్పిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. బిజెపి నాయకులు మల్యాద్రిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన నాయకులు.. శుక్రవారం మార్కెట్ కమిటీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు గిరి కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ మల్యాద్రి రెడ్డి రాజకీయ లబ్ది కోసం సొంత కుటుంబ వ్యక్తిని చంపుకున్న హంతకుడని అంతకుముందు కాంగ్రెస్లో ఉండి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన దొంగ అని ఆరోపించారు. అలాంటి వ్యక్తి స్పీకర్ పై లేని ఆరోపణలు చేయటం సరికాదని ఖబర్దార్ అని అన్నారు. నియోజకవర్గంలో తిరగాలని ఉంటే నోరును అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే ప్రజలే తరిమి కొట్టాల్సిన పరిస్థితులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. దమ్ముంటే ఎన్నికలు నిలబడి గెలుచి ఆ తర్వాత అభివృద్ధిపై మాట్లాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు గిరి, ఏం సి వైస్ చైర్మన్ గోపాల్, పి ఎస్ ఎస్ చైర్మన్ నామాల సాయిబాబా, డైరెక్టర్లు గఫర్, కోఆప్షన్ నెంబర్ కరీం, సీనియర్ నాయకులు భూషణం, ఎంపీటీసీ సాయిలు, ప్రచార కార్యదర్శి సరి చందు, వైస్ ఎంపీపీ దండ్ల బాలరాజు, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- వారంలో రెండు రోజులు హాస్టళ్లను, రెసిడెన్షియల్ స్కూళ్లను తనిఖీ చేయాలి
- రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ తిరుమలరెడ్డి
- అధికారులతో సమీక్ష సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ తిరుమలరెడ్డి

వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్లు వారంలో రెండు రోజులు మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డి అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో శుక్రవారం జాతీయ ఆహార భద్రత యాక్ట్ 2013 పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందే విధంగా చూడాలని సూచించారు. కెసిఆర్ న్యూట్రిషన్ కిట్టు పై గ్రామస్థాయిలో ఐసిడిఎస్, వైద్య శాఖ అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. గర్భిణుల్లో రక్తహీనత తగ్గించడానికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ దోహదపడుతుందని చెప్పారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యాన్ని తీసుకెళ్లవలసిన బాధ్యత మండల స్థాయి విద్యాశాఖ అధికారులదేనని పేర్కొన్నారు. బీర్కూరు మండలం భైరవపూర్ లో 110 మంది విద్యార్థులకు 25 రోజులపాటు మధ్యాహ్న భోజనం పెట్టనందున వారికి తగిన పరిహారం ఇవ్వాలని విద్యాశాఖ అధికారి రాజుకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మి పథకం సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలన్నారు. వైద్యం, విద్య, ఎస్సీ ,ఎస్టీ, బీసీ వసతి గృహాలు, పౌరసరఫరాలు, ఐసిడిఎస్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, డి ఆర్ డి ఓ సాయన్న, సివిల్ సప్లై డిఎం అభిషేక్, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి పి. వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలి

- యువజన సంఘాల డిమాండ్
- కుక్కలు దాడిలో మృతి చెందిన బాలుడికి కొవ్వొత్తులతో నివాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్‌వాయి మండల కేంద్రంలో కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న యువకులు, చిన్నారులు, గ్రామస్తులు

కుక్కల దాడిలో మృతిచెందిన బాలుడి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి న్యాయం చేయాలని కోరుతూ ఇందల్ వాయి మండల, గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గ్రామంలోని సాయిబాబా ఆలయం నుండి జాతీయ రహదారి వెంట కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున రాహదరి, బస్టాండ్ వద్ద నినాదాలు చేశారు. మృతి చెంది ఇన్ని రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం మరింత దుఃఖానికి లోను చేస్తుందని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఎక్స్‌గ్రేషియా, డబుల్ బెడ్ రూమ్ నీళ్ల ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని పేర్కొన్నారు ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని యువజన సంఘాల సభ్యులు హెచ్చరించారు. ఇందల్ వాయి గ్రామానికీ చెందిన ముత్యం గంగాధర్ రాష్ట్ర రాజధాని హైదరబాద్ లోని అంబర్ పెట్ లో రెనల్ట్ కార్ సర్వీస్ సెంటర్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తనతో పాటు విధులకు వెళ్లేటప్పుడు తన వెంట ఐదేండ్ల కొడుకు ప్రదీప్‌ను తీసుకొని వెళ్లాడు. ఈ క్రమంలో ప్రదీప్‌ను కుక్కలు గాయపరచడంతో ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించి మృతిచెందిన విషయం విధితమే. దీంతో యువజన సంఘాల సభ్యులతోపాటు యువకులు చిన్నారులు కొవ్వొత్తులో బాలుడికి నివాళి అర్పించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



సన్మానించిన అధికారులకు స్వీట్లు తినిపిస్తున్న చైర్మన్ సంగమేశ్వర్

నవతెలంగాణ-మద్నూర్

కామారెడ్డి జిల్లాలో ప్రఖ్యాతగాంచిన మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమితులైన సంగమేశ్వరకు శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యదర్శి విటల్ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ సత్యం సన్మానించారు. శుక్రవాం ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. అధికారులకు నూతన చైర్మన్ సంగమేశ్వర్ స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి పాలకవర్గం అధికారులు కలిసి అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ పాలకవర్గం నేడు(శనివారం) ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు అధికారులు తెలిపారు.

వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రం లోని భవిత సెంటర్లో విద్యనభ్య సిస్తున్న ఏడుగురు వికలాంగ విద్యార్థులకు శుక్రవారం ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ విశాలాక్షి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిజియోథెరపీ పరీక్షలు వికలాంగుల విద్యార్థుల కు అవయవ దృఢత్వము , పటుత్వము లతో వారి పనులు నిర్వహించుకునేలా దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమల్ కిషోర్, ఎంఆర్‌సి సిబ్బంది అశోక్ , అంబయ్య , తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పట్టని పాలకులు, అధికారులు..

ప్రయాణీకులకు పాట్లు

- అర్ధాంతరంగా నిలిచిన బస్టాండ్ నిర్మాణం

నవతెలంగాణ-జుక్కల్



పునాది దశలో నిలిచిన పనులు

బస్టాండ్ నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో నీడ లేక ప్రయాణీకులు ఇక్కట్లు పడుతున్నారు. జుక్కల్ మండలం రూర్బన్ పథకంలో ఎంపికవడంతో 180 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. మండలంలో పలు గ్రామాలలోని ముఖ్యమైన రద్దీగా ఉండే ప్రయాణీకులకు నీడ, వర్షం, చలి నుండి రక్షణ నిచ్చేందుకు ఒక్కొక్క బస్టాండ్ నిర్మాణానికి రూ.ఐదు లక్షలు మంజూరు చేస్తూ 15 బస్టాండ్‌ల నిర్మాణాలు చేపట్టారు. అయితే మండలంలోని పడంపల్లి చౌరస్తాలో చేపట్టిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. గుత్తేదారుని అలసత్వం, అధికారుల నిర్లక్ష్యంతో పనులు పునాది దశలోనే నిలిచిపోయినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. పనులు పూర్తి కాక పోవడంతో ప్రయాణీకులు చెట్ల నీడలో కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ బస్టాండ్ అందుబాటులోకి వస్తే పడంపల్లి, బిజ్జల్‌వాడి, కత్తల్‌వాడి గ్రామాల ప్రజలకు సౌకర్యాంగా ఉంటుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కంటి అద్దాలు పంపిణీ



నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన కంటివైద్య శిబిరంలో అవసరమున్న వారికి కంటి అద్దాలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ప్రజలకు డాక్టర్ల సూచన మేరకు అవసరమున్న వారికి అందజేసినట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లమడుగు షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 600 మందికి ఉచిత అద్దాలు అందజేసినట్టు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా కంటి అద్దాలు అందించిన మదన్‌మోహన్, ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ నల్లమడుగు షరీఫ్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి సాజిద్, బాలకిషన్, అర్షద్ పాషా, రాజు, శ్రీనివాస్ సాయిలు మహేష్, రవి, ఇర్ఫాన్, శివాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సభ్యులు మదన్ మోహన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కబ్జా.. నిర్మాణం.. విక్రయం

- ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టి ఇంటి నెంబర్‌ల కేటాయింపు
- ఎల్లారెడ్డి మున్సిపల్‌లో మాయాజాలం
- జీవోను అనుకూలంగా మార్చుకున్న నాయకులు.. సహకరిస్తున్న అధికారులు..?

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మున్సిపాల్టీల్లో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. భూములకు డిమాండ్ నెలకొనడంతో పలువురు నాయకులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసుకొని నాలుగు గోడలు కట్టి ఇంటి నెంబర్‌లు కేటాయించుకొని విక్రయాలకు పాల్పడుతున్నారు. ఇందుకు మున్సిపల్ అధికారులు సైతం అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కాసులకు కక్కుర్తి పడి ఇష్టారాజ్యంగా ఇంటి నెంబర్లు కేటాయిస్తున్నట్ల ఎల్లారెడ్డి ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంత మంది రాజకీయ నాయకుల అండదండలతో ఇష్టారాజ్యంగా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని అత్యధికంగా అనుమతులు లేకుండా, భూ కబ్జాలకు పాల్పడి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 11, 12 వార్డుల్లో ఇలాంటి ఘటనలు అధికంగా ఉన్నట్లు ఆరోపిస్తున్నారు. రెండు వార్డులలో జోరుగా అక్రమ నిర్మాణలు జరుగుతున్నా మున్సిపల్ అధికారుల దృష్టికి చేరినా రాజకీయ ఒత్తిడికి గురై అధికారులు అటు వైపు చూడటం లేదని ప్రజలు గుసలాడుతున్నారు.

ప్రభుత్వం ఇటీవల జారీ చేసినా 58, 59 జీవో అడ్డం పెట్టుకొని ఉచిత క్రమ బద్ధీకరణ నిబంధనల ప్రకారం అనుమతులు లేకుండా రాజకీయ నాయకుల పలుకుబడి ఉపయోగించుకొని లక్షల విలువైన భూములపై నో అబ్‌జెక్షన్ తీసుకొని ఇతరులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇట్టి క్రమ క్రమబద్ధీకరణలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులలో కొంతమంది లబ్ధిదారుల దరఖాస్తులను తిరస్కరించారు. 2014 కంటే ముందు ఉన్న నిర్మాణాలకు మాత్రమే హక్కు పత్రాల ఇవ్వాలని 58, 59 జి ఓ లో పేర్కొంది. కానీ ఈ మధ్య కాలంలో ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన ఇళ్ళకు ఇంటి నంబర్ కేటాయించుకొని జిఓని అడ్డం పెట్టుకొని రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని ప్రభుత్వం నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందారు. వీటిపై ఉన్నత అధికారులు పర్యవేక్షణ చేసి నిర్మాణం తిరస్కరించిన దరఖాస్తు దారులకు కూడా న్యాయం చేయాలని నాయకులు ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో 76 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇంటర్ ప్రాక్టికల్ నాలుగో రోజు శుక్రవారం 76 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజు తెలిపారు. ఉదయం 22 మంది జనరల్ విద్యార్థులుచ ఒకేషనల్ 18 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చెప్పారు. మధ్యాహ్నం జనరల్ 12, ఒకేషనల్ 24 మంది గైర్హాజరయ్యారని, జనరల్ విద్యార్థులు ఉదయం 449 మందికి గాను 427మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ 139మంది విద్యార్థులకు గాను 121మంది హాజరయ్యారని, మధ్యాహ్నం జనరల్ 287మంది విద్యార్థులకు గాను 275మంది విద్యార్థులు హాజరయ్యారని, ఒకేషనల్ 120మంది విద్యార్థులకు 96 మంది విద్యార్థులు హాజరయ్యారు అని వివరించారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి 6 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, చిన్నయ్య, కనకమహాలక్ష్మి, హై పవర్ కమిటీ రాజీయుదిన్, ఫ్లయింగ్ స్క్వాడ బృందాలు పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేశారు.

26న మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఈనెల 26న ఆదివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ గడ్డం స్వామి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు బద్దం రాజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో ఆర్మూర్ లోని ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. గుండె వైద్య ని పుణులు, స్త్రీ వైద్య నిపుణులు, నరాల వ్యాధి నిపుణులు, గ్యాస్ట్రో వైద్య నిపుణులు, ఎముకలు, దంత వైద్యులు శిబిరంలో సేవలు అందిస్తారని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేయడంతో పాటు, ఈసీజీ, 2డి ఎకో, రక్త పరీక్షలు, డయాబెటిస్ పరీక్షలు ,చెవి ముక్కు, గొంతు, ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ సేవలు అందజేస్తారని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలందరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోస్టాఫీస్ పొదుపు ఖాతాలపై గ్రామాలలో ప్రచారం

- నేటితో ముగియనున్న పొదుపు ఖాతాల వారోత్సవాలు



పొదుపు పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీపీఎం

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం ప్రతి కుటుంబానికి తపాలా పొదుపు ఖాతా ఉండాలనే లక్ష్యంతో ఈనెల 20 నుంచి 25 వరకు పోస్టాఫీసు పొదుపు ఖాతాల వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ వేణు, బీపీఎం ప్రసన్నలక్ష్మి అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని నాగనపల్లి గ్రామంలో బీపీఎం ప్రసన్నలక్ష్మీ పొదుపు ఖాతాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పొదుపు ఖాతాలపై ప్రభుత్వం వడ్డీరేట్లను అధికంగా పెంచిందని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి కుటుంబానికి పోస్టాఫీసు పొదుపు ఖాతా ఉండాలనే లక్ష్యంతో వారోత్సవాలు నిర్వహిస్తుందని తెలిపారు. సేవింగ్ ఖాతా, సుకన్య ఖాతా, రికరింగ్ డిపాజిట్ ఖాతా తెరిచి వడ్డీరేట్ల ప్రయోజనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన



సైబర్‌క్రైంపై అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం పెర్కిట్‌లో షీ టీం ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ క్రైమ్‌పై అవగాహనా సదస్సును నిర్వహించారు. డివిజన్ షీటీం ఇంచార్జి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. అమ్మాయిలు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిల గురించి షీటీంకు ఫిర్యాదు చేస్తే తక్షణమే రక్షణ కల్పిస్తామని అన్నారు. ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులు మత్తు పదార్థలకు బానిసలు కావద్దని, వీడియో గేమ్స్ ద్వారా సైబర్ నేరస్తుల బారిన పడకుండా ఆర్థిక నష్టాలు కలిగించుకోవద్దని, వాహనం నడిపే వారు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, ఒకవేళ ఎలా నడిపి పట్టుబడితే రిజిస్ట్రేషన్ కలిగిన వాహనదారునిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యూర్ కోడ్ గురించి వివరించారు. షీటీం వాట్సప్ 8712659795, డయల్ 100, షీ టీం ఎస్సై:9440140022 ద్వారా విద్యార్థులు ఫిర్యాదు చేయాలని, విషయాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. అనంతరం షీటీం ప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ గంగామణి మాట్లాడుతూ ఆకతాయిల ద్వారా ఇబ్బందులు ఎదురైతే షీటింకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సైబర్ అంబస్డర్స్, షీ టీం కానిస్టేబుల్ విఘ్నేష్ పాల్గొన్నారు.

పంచాయతీ భవనానికి శంకుస్థాపన



జీపీ భవనంకోసం భూమిపూజల చేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ - బోధన్

మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం సర్పంచ్ ఉమా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ భవనం లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ భవన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయల నిధుల మంజూరు చేశారని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు భవనాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావ్‌కు విజ్ఞప్తి చేయగా నియోజకవర్గంలో 26 గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణం కొరకు నిధులు కేటాయించారని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గింజూపల్లి శరత్ ,సాలురా మండల అధ్యక్షులు గోగినేని నరేంద్ర బాబు , మండల ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్, మండల యువజన ప్రధాన కార్యదర్శి మజర్ ఆలీ తదితరులు ఉన్నారు

చత్తీస్ ఘడ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీకి జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 24, 25 ,26 తేదీలలో చత్తీస్ ఘడ్ లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీకి ములుగు ఎమ్మెల్యే సీతక్క తో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి వెళ్లారు. ఆయనతోపాటు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, పీసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, పీసీసీ ఉపాధ్యక్షులు తహర్బిన్ హందాన్, పిసిసి ప్రధాన కార్యదర్శులు గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, పీసీసీ డెలికేట్ క్యాతం గంగారెడ్డి, బాన్సువాడ ఇంచార్జ్ కాసుల బాలరాజ్, పిసిసి డెలికేట్ గంగా శంకర్, మాజీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, తదితరులు తరలివెళ్లారు.

వేర్వేరు ఘటనలో ఇద్దరు మహిళలు మృతి

- ఇంట్లోనుంచి వెళ్లి అనుమానాస్పదంగా మృతి
- కొడుకుతో గొడవ పడి మరో మహిళ ఆత్మహత్య





నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుద్దపల్లి తండాకు చెందిన ఓ మహిళ మృతిచెందింది. ఎస్ఐ గణేష్ వివరాల ప్రకారం.. చౌహాన్ సవత (40)గురువారం సాయంత్రం సమయంలో తెల్ల కల్లు తాగి వస్తానని ఇంట్లో నుండి బయటకు పోయి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం సుద్దపల్లి పెద్దమ్మ ఆలయం వెనకాల మృతి చెంది ఉన్నాదు. మృతురాలి భర్త మోహన్ ఫిర్యాదు చేయ చేయగా వెళ్లి పరిశీలించారు. మృతికి సరైన కారణం లభించలేదని, అన్ని కోణాల్లో కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతిపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాక్లూర్ తండా (ఖిల్లా డిచ్‌పల్లి) కు చెందిన మహిళ క్రిమిసంహారక మందుతాగి చికిత్స పొందుతూ మృతిచెందింది. బానోత్ అనూష (35) ఈ నెల 19న రాత్రి ఇంట్లో తనకొడుకుతో గొడవ పడింది. క్రిమిసంహారక మందు తాగి ఆకస్మారక స్థితిలోకి పోయింది. వెంటనే 108 అంబులెన్స్ లో జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. తల్లి బదావత్ కమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా మార్చురీకి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

విచ్చలవిడిగా గుట్టలు, మొరం తవ్వకాలు

- ఎంపీ అరవింద్
- కలెక్టర్‌ను కలిసి సమస్యలు వివరించిన ఎంపీ



మాట్లాడుతున్న ఎంపీ అరవింద్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

గుట్టలు, మొరం, ఇసుక, బ్రెడ్, బట్టర్ జామ్‌లా అయిపోయాయని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అవినీతికి అంతులేకుండా పోయిందని, ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని ఎంపీ అరవింద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ఎంపీ అరవింద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుని కలిశారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినందుకు కలెక్టర్ కు ఎంపీ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని పలు సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గుండాలు, రౌడీలు రాజ్యమేలుతున్నారని అన్నారు. గుండాల నుంచి ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కలెక్టర్ ని కోరారు. ఎమ్మెల్యేలు విచ్చల విడిగా భూకబ్జాలు, మొరం తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు. గుట్టలు, మోరం, ఇసుక, బ్రెడ్, బట్టర్ జామ్‌లా అయి పోయిందని ఎద్దేవా చేశారు. బోధన్ ప్రాంతంలో పర్యటించానని, అక్కడ పలు సమస్యలు తనదృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. ఎక్రమాడల్, మదినా తూలుమ్ పాఠశాలలో ఎయిడెడ్ విద్యార్థులు అంటూ కోట్ల రూపాయలు కాజేసిన సయ్యద్ రబాని బోధన్ ఎమ్మెల్యేకు బంధువు అవుతాడని ఆరోపించారు. గంజాయికి అలవాటు చేస్తున్నారనీ మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని సూచించారు.

మృతదేహంతో ధర్నా



ధర్నా చేస్తున్న బాధిత కుటుంబీకులు, గ్రామస్తులు

నవతెలంగాణ-భీంగల్

తన కుమారుడి మృతికి పట్టణకేంద్రానికి చెందిన లక్ష్మణ్ కారణమంటూ మండలంలోని లింగాపూర్ చౌత్ గ్రామానికి చెందిన అభిరామ్‌తేజ (22)మృతదేహంతో కుటుంబీకులు, గ్రామస్తులు ఆయన ఇంటి ముందు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తన కూతురును పెళ్లి చేసుకోవాలని అదే గ్రామానికి చెందిన రాజన్న అనేవ్యక్తి భీంగల్ పట్టణకేంద్రానికి చెందిన పలువురితో కలిసి అభిరామ్‌తేజను ఈనెల 20న వేధింపులకు గురిచేశారన్నారు. దీంతో మనస్థాపానికి గురై తన ఇంట్లోనే ఈనెల 22న పురుగుల మందు తాగాడని అన్నారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. అభిరామ్‌తేజ మృతికి కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని భీష్మించికూర్చున్నారు. విచారణ చేపట్టి కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీనివ్వడంతో విరమించారు. మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్ట్‌చేసి వారిపై చర్యలు తీసుకోవాలని మృతుని కుటంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్‌భరత్‌రెడ్డి తెలిపారు.

అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని ఎంపీ విమర్శలు మానుకో..

- బీఆర్ఎస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్ యాదవ్

నవతెలంగాణ-బోధన్

జిల్లాను అభివృద్ధి చేయడంలో ఎంపీ ధర్మపురి అరవింద్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని బోధన్ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం బోధన పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీగా గెలిచినప్పటి నుండి బోధన్ నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో అభివృద్ధి పనులు చేయలేదని మండిపడ్డారు. ఒక మహిళ ప్రజా ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఏక వచనంతో సంబోధించి, విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. పసుపు బోర్డు తేలేని ఎంపీ అరవింద్ బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ కరోనాలో ప్రజలను ఆదుకొని వారి గుండెల్లో దేవుడయ్యాడని కానీ ఎంపీ అర్వింద్ కరోనా కాలంలో ప్రజలను ఆదుకోలేదని అన్నారు. మరోసారి ఎమ్మెల్యే షకీల్ పై కానీ కేసీఆర్ కుటుంబం పై గాని అనుచిత వ్యాఖ్యలు చేసిన, విమర్శలు చేసిన సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గంగారెడ్డి, కౌన్సిలర్ శరత్ రెడ్డి, మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్, మండల అధ్యక్షులు నర్సయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, మండల కార్యదర్శి సుదర్శన్, ఎడపల్లి, రెంజల్, నవీపేట్ మండలాల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చైర్మెన్ ప్రత్యేక ప్రణాళికతో ఆర్టీసీలో ప్రగతి

- ఆర్టీసీపై పెరుగుతున్న ప్రజాదరణ
- రీజినల్ మేనేజర్ ఉషాదేవి



మాట్లాడుతున్న రీజినల్ మేనేజర్ ఉషాదేవి

నవతెలంగాణ-ధర్పల్లి

రాష్ట్ర ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ సరికొత్త ప్రణాళికతో రోజురోజుకి కొత్త పుంతలతో సాగుతుందని నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఉషాదేవి అన్నారు. శుక్రవారం ఆమె మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ ప్రయాణం సురక్షితమనే కార్యక్రమంలో ప్రయాణికులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. స్థానికులకు ఆర్టీసీ సేవలు ఎలావున్నాయి.. ఇబ్బందులేమైనా ఉన్నాయా.. అవి ఎలా చేస్తే ప్రజా సమస్యలు తీర్చగలుగుతామనే ఆలోచనతో ఆర్టీసీ అధికారులతో సలహాలు సూచనలు చేశారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్టీసీలోనే ప్రయాణం సురక్షితమని అన్నారు, ప్రజా అవసరాలకు, పెళ్లిళ్ల, ఇతర కార్యక్రమాలకు ఆర్టీసీ బస్సులను బుకింగ్ చేసుకున్నట్లైతే నేరుగా వారి ఇండ్ల వద్దకు బస్సులను పంపించి గమ్యస్థాలాలకు చేర్చే బాధ్యత తీసుకుందని తెలిపారు. ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చేర్మెన్ ప్రత్యేక ప్రణాళికతో సంస్థలో మార్పులు ఎన్నో జరిగాయని, దీంతో ప్రజలకు చేరువలో రావడంతోపాటు సంస్థ స్థితి గతులు మారాయని తెలిప్నారు. రోడ్లు మెరుగు పడటంతో అన్ని రూట్లలో బస్సులు నడపడంతో ప్రతి తండాకు, మారుమూల గ్రామాల ప్రజలకు ఆర్టీసీ సేవలను అందించగలుగుతున్నామని అన్నారు. దీంతో సంస్థ లాభాల బాటలో పయనమిస్తుందని తెలిపారు. ప్రతి బస్టాండ్‌కు ప్రభుత్వం ప్రత్యేక నిధులు అందించి సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. ధర్పల్లి బస్టాండుకు 22 లక్షల నిధులతో ఆధునీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని, రెండు మూడు రోజుల్లో విద్యుత్ దీపాలు, నిరుద్యోగులకు బస్టాండుల్లో స్టాళ్ల ఏర్పాటుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. బస్టాండు స్థలంలో సర్పంచ్ మొక్కలు నాటించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు, గ్రామస్థులు మాట్లాడుతూ.. ఉదయం 8 గంటలకు సిరికొండ నాలుగు స్టాప్‌ల బస్సు నడపాలని, అలాగే లోకల్ బస్సు ట్రిప్పును సితాయిపేట్, గుడి తండా, వాడి వరకు పెంచాలని, దీనిద్వారా అక్కడి విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఆర్మూర్ డిపోకుచెందిన బస్సు చేంగల్ నుండి బడా బీమ్ గల్ మీదుగా డీబీతండా, దుబ్బాక, ధర్పల్లి మీదుగా నడిపాలని అధికారులదృష్టికి తెచ్చారు. దీంతో వారు రూట్లలో అధికారులకు పంపించి తెలుసుకొని అవసరమనుకుంటే బస్సులను నడిపేందుకు కృషిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో డిపో 1 మేనేజర్ ఆనంద్, సిఆర్సీ యాదగిరి, ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్‌రాజ్, సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్, సీనియర్ పాత్రికేయులు మంచికంటి నరేందర్, డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, బలేశంకర్, గంగామోహన్, కమ్మరి గంగాధర్, ఇర్ఫాన్, శంకర్ నాయక్, స్థానిక కంట్రోలర్ సబ్బాని గంగాధర్, ప్రయాణికులు పాల్గొన్నారు.

భర్తను హత్య చేసిన భార్య

కుటుంబ కలహాలతోనే



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని పాన్‌గల్లిలో కుటుంబ కలహాలతో భార్య భర్తను హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పాన్ గల్లికి చెందిన బక్కోల్ల బాలు(35), కర్రోల్ల గౌతమి దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు. బక్కోల్ల బాలు మద్యానికి అలవాటుపడి నిత్యం వేధిండేవాడు. ఈబాధను భరించలేక ఆమె శుక్రవారం ఇంట్లో నిద్రిస్తున్న తన భర్తపై బండరాయి వేసి హత్య చేసింది. అనంతరం నిందితురాలు నేరుగా బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ కు వచ్చి లొంగిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని తండ్రి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జీవాలకు నట్టల నివారణ మందు తాగించాలి

- సర్పంచ్ పాలెపు సాయమ్మ




నట్టల నివారణ మందులు వేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగాపూర్ గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలెపు సాయమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయమ్మ మాట్లాడుతూ.. పాడి రైతులు తమ జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందు వేయించాలన్నారు. నట్టల నివారణ మందు జీవాలు ఆరోగ్యంగా ఉండి ఎదుగుదల బాగుంటుందన్నారు. కార్యక్రమంలో 2560 గొర్రెలకు, 105 మేకలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాజశేఖర్ రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గొర్రె మేకకు నట్టల నివారణ మందులు తప్పకుండా తాగించుకోవాలని, అలాగే ప్రతి నాలుగు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దుబ్బాక సుప్రియ, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి, గోపాలమిత్ర స్వరన్, పాడి రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలెపు రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ చెరువులోకి హనుమంత్ రెడ్డి నీటి విడుదల



నీటిని విడుదల చేసిన అధికారులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలం లోని నర్సాపూర్ ఊరచెరువులోకి శుక్రవారం చౌట్‌పల్లి హనుమంత్ రెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా అధికారులు నీటిని విడుదల చేశారు. చౌట్‌పల్లి పంప్ హౌస్ నుండి డిస్ట్రిబ్యూటరీ ద్వారా నర్సాపూర్ చెరువులోకి అధికారులు నీటిని విడుదల చేశారు. హనుమంత్ రెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఊర చెరువును నింపడం వల్ల ప్రస్తుతం రబీలో సాగుతున్న పంటలకు సాగునీరు, పశువులకు తాగునీరు అందుతుందన్నారు. అంతేకాకుండా చెరువు నింపడం వల్ల భూగర్భ జలాలు పెరిగి ప్రజలతోపాటు రైతులకు నీటి కష్టాలు తీరనున్నాయన్నాయని తెలిపారు. చెరువులోకి నీటిని విడుదల చేసిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ సర్పంచ్ పెండే ప్రభాకర్, ఇనాయత్ నగర్ సర్పంచ్ నునావత్ లస్కర్ చౌట్ పల్లి పంప్ హౌస్ వద్ద డిస్ట్రిబ్యూటరీని సందర్శించి పరిశీలించారు.

పలుచోట్ల లీకేజీలు

నీటి విడుదల కొనసాగుతుండగా చౌట్‌పల్లి గ్రామ శివారులో పలుచోట్ల లీకేజీల మూలంగా పూర్తిస్థాయిలో డిస్ట్రిబ్యూటర్ నుండి నీటి విడుదల చేయలేకపోతున్నారు. లీకేజీలను సరి చేసి పూర్తి స్థాయిలో నీటి విడుదల చేస్తే 15 రోజుల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో చెరువులోకి నీరు వచ్చి చేరుతుంది. సాధ్యమైనంత తొందరగా లీకేజీ సరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.